జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 21 మే 2026 పేజీలు : 14






2 లో..

## వివోఏల నిరసన సమ్మె

ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను

# పారదర్శకంగా పూర్తి చేయాలి



**ఎస్ఐఆర్ కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి**
**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్గొండ మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా ప్రస్తుతం ఆ ఓటర్ల పరిస్థితి, 2002 తర్వాత కొత్తగా జాబితాలో చేరిన వారి అంశాలను పరిశీలిస్తూ 2026 ఓటరు మ్యాపింగ్ చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు 80.65 శాతం ప్రక్రియ పూర్తయిందని, తక్కిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 10 శాతం మంది వచ్చిన వారి వివరాలను సేకరించి ధృవీకరణ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియ కై 1575 మంది బీఎల్ఓలను నియమించామని, అన్ని రాజకీయ పార్టీల నుండి బీఎల్ఏలుగా ప్రతినిధులను నియమించాలని, వారి వివరాలను వీలైనంత త్వరగా అందిస్తే మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ 2 ఫారాలు అందజేస్తామని, ఓటర్లు ఒక దానిని పూరించి సమర్పించాలని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో అవకాశం కల్పించామని వివరించారు. ఓటరు గుర్తింపు కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డబుల్ ఓట్లు లేకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్పులు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని

...మిగతా 2లో

2 లో..



## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు



2

## కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది

డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల

# పనులు త్వరగా పూర్తి చేయాలి:

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

2



2 లో..



## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి

# డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

**భువనగిరి మే 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ మరియు ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ యంపిడిఓలు, హౌసింగ్, మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన అన్ని పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి సంబంధించిన పనులను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని చెప్పారు. లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు, ఏఈ శ్రీరాములు, యంపిడిఓలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వివోఏల నిరసన సమ్మె

**మోత్కూరు, మే 20 (ప్రజా జ్యోతి):**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివోఏ ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోత్కూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ప్ల కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం సమ్మె చేశారు. కనీస వేతనము రూ.20 వేలు ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని , హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఏ ల మండల సంఘం అధ్యక్షులు బండ రామ నరసయ్య, కార్యదర్శి బండి మానస, కార్యకర్తలు అబ్బు రజిత, బర్రె రాము, సంధ్య, దేవేంద్ర, రాజేశ్వరి , విజయలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

**హాలియా,మే20(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు వీధులు బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని అంగడి బజార్,మిర్యాలగూడ రోడ్డు, సాగర్ రోడ్డు పరిసరాల్లో మొదటిసారి రోడ్లపై చెత్త వేసిన వ్యాపారస్తులను హెచ్చరించి రూ.500 లు మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులంతా తమ దుకాణాల నుంచి వచ్చే తడి పొడి వ్యర్థాలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి

**ఆలేరు, మే 20 (ప్రజా జ్యోతి) :**

"కార్మికుడు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారజీపేట గ్రామానికి చెందిన ఏడీఎస్, ఎస్సీఆర్ఎంయూ నాయకుడు డాక్టర్ డా. చిలుకు స్వామి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక కావడంతో కొల్లూరు గ్రామంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డా. చిలుకు స్వామిని శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో గర్వకారణమన్నారు. రైల్వే కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న డా. చిలుకు స్వామి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ అవార్డు ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా ప్రతి కార్మికుడి గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం మజూరు యూనియన్ నాయకులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి





## ఎస్ఐఆర్ కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. 01-10-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువత ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్, త్వరలో బిఎల్ఓలు మరియు బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారిని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ ఎంఐఎం నుండి రజియోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నుండి పంకజ్ యాదవ్, బిజెపి తరఫున లింగస్వామి, టిడిపి మల్లికార్జున్, బహుజన సమాజ్ పార్టీ రవికుమార్, యాదగిరి, సిపిఎం నుండి నర్సిరెడ్డి ఆఫ్ పార్టీ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం ఉదయాదిత్య భవన్‌లో ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు, మిల్లర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం సంబంధిత వివరాలను ట్యాబ్‌లో వెంటనే నమోదు చేసి, 100 శాతం డేటా ఎంట్రీ పూర్తయ్యే వరకు ఆపరేటర్లు పని చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. మిల్లర్లు ట్రక్ షీట్లను పూర్తిగా సిద్ధం చేసి సమర్పించాలని, ధాన్యం తరలింపులో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించి, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అధికారులు, మిల్లర్లు, డేటా ఎంట్రీ సిబ్బంది సమిష్టిగా బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,పౌరసరఫరాల డిజిఎం టీబీఎస్ఎన్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరసరఫరాల డిఎం రాంపతీ నాయక్, రైస్ మిల్లుల ప్రతినిధులు ఉన్నారు.



# జన్మదిన సందర్భంగా ఐ ఎన్ టి యు సి అగ్ర నేతలను కలిసిన ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం మే 20 ప్రజా జ్యోతి.

బుధవారం తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం అధ్యక్షులు మరియు ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ జన్మదిన సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి మరియు రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్‌నుమర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆలకుంట్ల బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి



యు సి నాయకులు కొడిదల రాజు, శివరాత్రి గోపి, గొలుసుల మహేష్‌తో పాటు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలి



మోత్కూరు, మే 20 (ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ ను బుధవారం సందర్శించి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, స్థానిక తహసిల్దార్ పి జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చాడ మంజుల రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ , మోత్కూర్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు నల్ల మాసిరెడ్డి, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, అన్నెపు సత్యనారాయణ, బద్దళి మహేందర్ రెడ్డి, దొంతరబోయిన సత్యనారాయణ, బద్దం విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో కులగణన చేపట్టాలంటూ సుప్రీం కోర్టు తీర్పు బీసీల విజయం - బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):

జనగణనలో కులాల లెక్కింపుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూకొంతమంది



కులగణన వ్యతిరేకులు జన గణనలో కులాల లెక్కింపు అవసరం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని,కానీ నేడు సుప్రీంకోర్టు న్యాయమైన తీర్పు ఇచ్చిందని అన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే వారి జనాభా దామాషా ప్రకారం వారికి నిధులు కేటాయించ బడతాయని వాటితోటే బీసీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బీసీల జనాభా దామాషా ప్రకారం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లుకల్పించాల్సిన అవసరం ఉందని మేమెంతో మాకు అంత వాట దక్కాల్సిందేనని లింగంగౌడ్ అన్నారు.

# మెడికల్ షాపుల బంద్

మోత్కూరు, మే 20 (ప్రజా జ్యోతి):

ఆల్ ఇండియా కెమిస్ట్ ఫ్లాస్ట్ అసోషియేషన్ ఆదేశానుసారం కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు మందులను ఆన్ లైన్ కొనుగోలు, అమ్మకాలదను సాగించే విధానానికి నిరసనగా బుధవారం మందుల దుకాణాలను మూసివేసి మోత్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో యజమానులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆన్లైన్ మందుల విక్రయాల వలన భారీ నష్టం కలుగుతుంది అన్నారు. క్వాలిఫైడ్ డాక్టర్ నుండి అనుమతి లేకుండా మందులు వాడటం వలన ప్రజల ఆరోగ్యముకు నష్టం కలుగుతుందని తెలిపారు. డాక్టర్ చిట్టీ లేకుండా మందులు అమ్మవద్దు అనే నిబంధన ఉన్నపుడు ఆన్లైన్ మందుల విక్రయాల విషయంలో ప్రభుత్వము ఎలా అనుమతిస్తుంది అని ప్రశ్నించారు. ఆన్లైన్లో మందుల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బుక్క చంద్ర శేఖర్, మోత్కూరు మండల కార్య దర్శి యాదగిరి. , వసీమ్, బుద్ది శ్రీనివాస్, ఎండి. అల్లర్‌అలి,




ఎండి. శ్రీమర్ కుమార్, బి.సాయి, బిక్షపతి సాను, వెంకట్, శ్రీనివాస్, బి .శ్రీఖర్, రమేష్, జనార్దన్ , చంద్రమౌళి, వెంకటేశ్ పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని చైల్డ్ వెల్ఫేర్ కేర్ హోం కు అప్పగింత

మోత్కూరు, మే 20 (ప్రజా జ్యోతి):

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 19న రోడ్లపై తిరుగుతున్న ఓ బాలుడిని మోత్కూరు పోలీసులు గుర్తించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆ బాలుడు తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఓ బాలుడు దుకాణాల వద్ద తిరుగుతూ ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన మోత్కూరు పోలీసులు బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకుని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. బాలుడు తన పేరు బోగి అభి (12) అని, తన తల్లి పేరు లక్ష్మి అని మాత్రమే తెలిపారు. తన తల్లితో కలిసి జనగామ నుంచి బస్సులో మోత్కూరుకు వచ్చానని, చిన్నపిల్లల వస్తువులు విక్రయిస్తూ ఉంటామని తెలిపారు.



అనంతరం తల్లి కనిపించక పోవడంతో దుకాణాల వద్ద తిరుగుతున్నానని బాలుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. బాలుడు మైనర్ కావడంతో పాటు పూర్తి వివరాలు తెలియకపోవడంతో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతడిని బుధవారం భువనగిరి చైల్డ్ వెల్ఫేర్ కేర్ హోంకు తరలించారు. బాలుడి తల్లిదండ్రుల వివరాలు సేకరించి వారిని గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మైనర్ల విషయంలో తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించే పిల్లల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మల్లేష్

ఆలేరు, మే 20(ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల్లో శ్రీ గంగాపురం మల్లేష్ మరోసారి మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. వరుసగా రెండోసారి ఆయనపై నాయకత్వం విశ్వాసం ఉంచడం మల్లేష్ సేవలకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు గ్రామ గ్రామాన ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ముందుకు సాగుతున్న మల్లేష్ నాయకత్వానికి కార్యకర్తల మద్దతు ఎప్పటికీ ఉంటుందని నేతలు పేర్కొన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ



సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శ్రీ గంగాపురం మల్లేష్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# నియంత్రణలేని మందుల విక్రయాలను అరికట్టాలంటూ.... మెడికల్ షాపుల బంద్






**మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):**

నియంత్రణ, ప్రిస్క్రిప్షన్ లేని మందుల విక్రయాలను అరికట్టాలంటూ ఒకరోజు బంద్ ను నిర్వహించారు. ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసి యేషన్ జాతీయ సంస్థ పిలుపు మేరకు ది తెలంగాణ కెమిస్ట్అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మెడికల్ షాపుల బంద్ చేపట్టారు . పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియంత్రణ లేని ఆన్లైన్ మందుల విక్రయాలను పూర్తిగా నిషేధించాల న్నారు.జి ఎస్ ఆర్ 220(ఈ ), మరియు 817 (ఈ ) లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అధిక డిస్కౌంట్ లపై నిషేధం విధించాల న్నారు. నకిలీ మరియు నాసిరకం మందులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఏ ఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ లను నియంత్రించాలని డిమాండ్ చేశారు.ఈ బంద్ వ్యాపార ప్రయోజనాల కోసం కాదని,ప్రజారోగ్యశీ మరియు రోగుల భద్రత కోసం నిర్వహిస్తున్న ఉద్యమం అని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయాలలో అందజేశారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ పట్టణ కెమిస్ట్ అధ్యక్షులు కె . గోవర్ధన్,ఉపాధ్యక్షుడు సి హెచ్ . శ్రీనివాస్, కార్యదర్శి కె . శ్రీధర్, కోశాధికారి ఎన్.నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ రషీద్, గౌరవ అధ్యక్షుడు ఎం .ప్రకాష్, కరుణాకర్, శ్యామ్,రాంబాబు, వెంకటేశ్వర్లు,లింగయ్య, భాస్కర్,మున్నీరు,లక్ష్మణ్, సారధి, ప్రవీణ్, ప్రదీప్, అశోక్,సత్యం,రవి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశాపడి... పోలీసులకు చిక్కారు..



**చింతలపాలెం, మే 20 (ప్రజా జ్యోతి)**

: గుప్త నిధులు ఉన్నాయనే ఆశతో అక్రమంగా త్రవ్వకాలు జరిపిన ఐదుగురు వ్యక్తులను చింతలపాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పాత కిష్టాపురం గ్రామ నది పరివాహక ప్రాంతంలో గుప్త నిధుల కోసం కొంతమంది వ్యక్తులు అక్రమ త్రవ్వకాలకు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు చింతలపాలెం పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించి, మఠంపల్లి, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద ఉన్న గడ్డపారలు, పారలు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులను చింతలపాలెం తహశీల్దార్ ఎదుట హాజరుపరచి, భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలకు పాల్పడకుండా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ప్రజలు అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై పి. పరమేష్ సూచించారు.

# సమ సమాజానికి తెలంగాణ ప్రజానాట్య మండలి అవసరం

**ఆలేరు మే 20 ప్రజా జ్యోతి**

అంతరాలు లేని సమసమాజ స్థాపన తెలంగాణ ప్రజానాట్యమండలి లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి 3వ మహాసభలు ఆలేరు మండల కేంద్రంలోని దినేష్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 1943 మే 25న బొంబాయి నగరంలో పురుడుబోసుకుని ప్రజానాట్యమండలి దేశ స్వతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని నైజాం నవాబు గోరి కట్టే వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆ తరువాత మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఇలా అనేక చారిత్రక పోరాటాలలో తన పాత్ర పోషించారు మూఢనమ్మకాలు వివక్షత మత ఉన్మాదం కుల ఉన్మాదానికి చరమగీతం పాడాలని చైతన్యవంతమైన పాటలను ప్రజలను చైతన్యం చేసి చారిత్ర ప్రజానాట్యమండలికి ఉందని అన్నారు ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న నేటి కళాకారులు సమస్యల ఒడిలోనే ఉన్నారు అనేకమంది పేద కళాకారులు జీవనం కష్టంగా ఉందన్నారు పేద కళాకారుల పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సాధించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు అంతరించిపోతున్న జానపదాలు గ్రామీణ సాహిత్యాన్ని బ్రతికించుకోవాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు సమాజంలోని అన్ని రంగాలలో ఉన్న కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందించడంతోపాటు వారిని ఆదుకొనుటకు పెన్షన్ ఇవ్వాలని కోరారు ఇండియన్ పీపుల్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం మే 25 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజానాట్యమండలి 4వ రాష్ట్ర మహాసభలు మే 25 26వ తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాద్ నగరంలో జరగనున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున కళాకారులు కవులు తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాటలు పాడుతున్నారని సాంస్కృతిక సాంప్రదాయాలను సామాజిక స్పృహ కలిగించే పాటలు పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని అంతరించిపోయే జానపద కలరూపాయలను కనుమరుగవుతున్నాయని వాటిని కాపాడుకుందాం వీటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది అన్నారు ప్రజా కళాకారులు కొంతమంది మాత్రమే ఉంటారని కల కల కోసం కాదని కల ప్రజల కోసమని పాడే కళాకారుల ప్రజానాట్యమండలి వారు అన్నారు జిల్లాలో అనేకమంది కళాకారులు ఉపాధి అవకాశాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జానపద యక్ష ఒగ్గు బుర్రకథ వీధి భాగోతం కళాకారుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆదుకోవాలని పెన్షన్ గుర్తింపు కార్డులను ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలని కోరారు మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులను పాల్గొన్నారు అధ్యక్షులు బుష్పాక నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సహాయ కార్యదర్శిలు బొలగాని సత్యనారాయణ చెడ చంద్రయ్య రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ కలకుంట్ల సంజీవ ఇంజ హేమలత కట్ల యాదగిరి పోతు ప్రవీణ్ ఆలేరు మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు సోమ నరసయ్య పల్లె గోపాల్ రెడ్డి చౌదరి కన్నె మనోహర మూల పోషయ కందుకూరి వెంకన్న శేఖర్ రెడ్డి దుపెల్లి సరిత చింతల రామ జ్యోతి అండాలు సుగుణమ్మ కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం

**ఆలేరు, మే 20 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందని, కల్లాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.



బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఆర్ఐ ఆసిఫ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం కల్లాల్లోనే నిల్వ ఉండిపోయిందన్నారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకొని వేగంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.

# 25 న చలో నల్లగొండని విజయవంతం చేయండి



**హాలియా,మే20(ప్రజా జ్యోతి)**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం హాలియా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగా సాధించుకున్న 9 శాతం రిజర్వేషన్లు ఫలాలను మాదిగ నిరుద్యోగులు విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకే గో టు విలేజ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు ఆడేపు నాగార్జున మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి ముడుపు శ్రీనివాస్ మాదిగ,జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, మండల పార్టీ అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు,గుర్రంపూడు అధ్యక్షుడు రమేష్ మాదిగ, వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో గేదె మృతి

**సంస్థాన్ నారాయణపురం,**

మే 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలో ని నాగంవారి గూడెంలో బుధవారం కరెంట్ షాక్ తో లక్ష రూపాయల విలువైన పాడి గేదే మృతి చెందింది. గ్రామానికి చెందిన ముత్యాల గాలయ్య తన పశువులను రోజువారి వెళ్లినట్లుగానే మేతకు తోలుకొని పోయాడు. ఏనుగు యాదిరెడ్డి వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ వైర్ స్తంభాలకు సపోర్టుగా ఉన్న వైరు తెగి కిందపడింది.



ఇది గమనించకుండా మేత మేయడానికి వెళ్లిన ఎదకు కరెంటు వైర్ తగిలి షాక్ కొట్టింది. దీనితో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష రూపాయల విలువైన పాడి గేదె మృతి చెందడంతో ముక్కెర్ల గాలయ్య కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నది. ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

# గంజాయి అమ్మేవారిని పట్టుకున్న భువనగిరి పట్టణ పోలీసులు

## నిందితుల నుండి 200గ్రాములు గంజాయి సెల్ ఫోన్ లు స్వాధీనం

## గంజాయి ఇతర మత్తు పదార్థాలు అమ్మితే జీవితాంతం జైలుకె ఇన్స్పెక్టర్ రమేష్



**భువనగిరి,మే 20(ప్రజాజ్యోతి)**

బుధవారం మధ్యాహ్న సమయంలో,విశ్వసనీయ సమాచారం వరకు భువనగిరి పట్టణంలోని,టీచర్స్ కాలనీ అండర్ పాస్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ము తున్నారని,సమాచారం రావడం తో భువనగిరి పట్టణ పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు,వ్యక్తుల వద్ద 200 గ్రాములు గంజాయి దొరికింది.ఇట్టి వ్యక్తులను విచారించగా వారి పేర్లు జస్వంత్ కుమార్,18సం భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం,మరియు డబ్ల్యు కుమార్,20సం భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం కు చెందిన,వారిగా గుర్తించిన పోలీసులు,వీరి వద్ద నుండి ప్యాకింగ్ కోసం ఉపయోగించే కవర్లు,మరియు రెండు సెల్ ఫోన్లు,200 గ్రాముల గంజాయి సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణం లో ఎవరైనా గంజాయి కాని ఇతర మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన వారిపై పీడీ యాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా అనుమానస్పదం గా ఎవరైనా తిరిగిన వెంటనే దయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం “కేవిటి స్పోర్ట్స్ క్లబ్”

**ఘనంగా కేవిటి 37వ వార్షికోత్సవం**

**– కేవిటి అధ్యక్షులు కేవీ బాలసుబ్రమణ్యం**

**భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి)**



పట్టణ కేంద్రంలోని కేవిటి కోవెలలో బుధవారం కేవిటి స్పోర్ట్స్ క్లబ్ 37వ వార్షికోత్సవం, వెంకటన్న 59వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవిటి అధ్యక్షులు కేవీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ క్లబ్ గత 37 ఏళ్లుగా క్రీడా, సేవా, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అందుకుందని తెలిపారు. కేవీటి వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి భాస్కర్ స్మారకార్థం 50 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలే ఉమాశంకర్, సీత శ్రీనివాస్, ప్రకాష్, తడ్క విష్ణు, భాస్కర్, కర్నాటి ప్రభాకర్, గడ్డం దేవకీనందన్, గంజి అంజి, కడవేరు రాజు, వల్లందాస్ మహేష్, రాజారమేష్, కర్నాటి నరసింహ, భోగ ధనుంజయ, బొడిగె శ్రీనివాస్, చంద్రయ్య, సంజీవ, కొంగరి కరుణాకర్, కొంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లాపురం సబ్స్టేషన్ ముట్టడించిన ప్రజలు

**చిల్లాపురం గ్రామానికి ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలి**

**కరెంటు కోతలను నివారించాలని డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 20, (ప్రజాజ్యోతి) : విద్యుత్ కోతలను నివారించాలని డిమాండ్ చేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం విద్యుత్ సబ్స్టేషన్ ను గ్రామస్తులు ముట్టడించారు. అక్కడే రెండు గంటలు ధర్నా చేశారు. చిల్లాపురం గ్రామానికి తీవ్రమైన కరెంటు కోతలు విధిస్తున్నారంటూ విమర్శించారు. లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి చిల్లాపురానికి ప్రత్యేక ఫీడర్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఫీడర్ను ఏర్పాటు చేయడానికి విద్యుత్ స్తంభాలు నాటడానికి మూడు లక్షల రూపాయలను గ్రామస్తులు భరించాలని విద్యుత్ డి ఈ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని గ్రామాల ప్రజలు తమ గ్రామాలకు కావలసిన విద్యుత్ కోసం ఇలాగే డబ్బులు చెల్లిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రత్యేక ఫీడర్ లేకపోవడం వల్ల నిరంతరం కరెంటు కోతలు విధిస్తున్నారని దీనితో మోటర్లు కాలిపోతున్నాయని పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో అనేక స్తంభాలు విరిగిపడ్డాయని, విద్యుత్ వైర్లు నేలను తాకే స్థాయిలో ఉన్నాయని, రైతులకు పశువులకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ప్రత్యేక ఫీడర్ను ఏర్పాటు చేయాలని, విరిగి స్తంభాల స్థానంలో కొత్తవి నాటాలని, వేలాడుతున్న వైర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. ధర్నా సమయంలో విద్యుత్ అధికారులు ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు వలన తమకు కష్టాలు తీరుతాయని భావించామని, కానీ మరిన్ని విద్యుత్ కోతలు పెరిగి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రామ నరసయ్య, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# దామరచర్ల, రైల్వే స్టేషన్ పునః ప్రారంభించాలంటూ వినతి

**దామరచర్ల, మే 20,( ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రమైన దామరచర్ల రైల్వే స్టేషన్ పునరుద్ధరించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎండి యూసుఫ్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతున్న దామరచర్ల మండల కేంద్రం లో గతంలో ఉన్న రైల్వే స్టేషన్ ఎత్తివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో విష్ణుపురం జంక్షన్ ఉన్నప్పటికీ అక్కడికి పోయేందుకు సరైన రహదారి వసతులు లేక, ముఖ్యంగా రాత్రి వేళల్లో రావాలంటే భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. మండలంలో అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు, హరిత ఫర్టిలైజర్స్, వందకు పైగా స్టోన్ పాలిష్, ముగ్గు మిల్లులు ఉండగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి కావచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఉద్యోగులు కార్మికులు వేలాదిగా మండలానికి తరలి వస్తూ ఉంటారు. కానీ రైల్వే స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



దామరచర్ల రైల్వే స్టేషన్ మండల కేంద్రంలో ఉండటంతో పాటు, సమీపంలోనే అద్దంకి - నార్కట్ పల్లి రాష్ట్ర రహదారి ఉండటం వలన ప్రయాణికులు ఏ సమయంలో వచ్చిన రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ అంశాలు అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని దామరచర్ల మండల కేంద్రంలో గతంలో ఉండి శిధిలావస్థకు చేరుకున్న రైల్వే స్టేషన్ పునరుద్ధరించి, అన్ని రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోము సైదిరెడ్డి, కందుల నాగిరెడ్డి, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు పుష్పగుచ్చం అందజేత




**ఆలేరు మే 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన దూడల ఉదయ్ కుమార్ బుధవారం న్యూయార్క్ సిటీ అమెరికా పర్యటనలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ పదవిని తిరస్కరించిన బుడిగె పెంటయ్య గౌడ్.

రాజాపేట, మే 20 (ప్రజా జ్యోతి )రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని బుడిగే పెంటయ్య గౌడ్ తిరస్కరించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆలేరు నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పేర్లను నియమిస్తూ ప్రకటించి అధిష్టానానికి పంపనున్నట్లు ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రఘునాథపురం గ్రామానికి చెందిన బుడిగె పెంటయ్య గౌడ్ ను ప్రకటించగా మిగిలిన నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు నియామక పత్రాలు అందుకోగా, రాజపేట బుడిగ పెంటయ్య గౌడ్ మాత్రం హాజరు కాలేదు. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి తిరస్కరించినట్లు పలువురు భావిస్తున్నారు.



# ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ఆలేరు మే 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఆరో వార్డు బహుదూర్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంధమల్ల



అశోక్, పట్టణ అధ్యక్షులు సాగర్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, నాయకులు ఎజాస్, వెంకటస్వామి, ప్రశాంత్ ,బాలరాజు, సిద్దులు ,శ్రీకాంతు ,యాదగిరి, సంతోష్, నరేష్ ,రంజిత్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# కల్వపల్లికి ప్రత్యేక విద్యుత్తు లైన్ ఏర్పాటు పట్ల హర్షం

**రాజాపేట మే 20 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికీ వ్యవసాయానికి ప్రత్యేక విద్యుత్తు లైను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి సర్పంచ్ ఇంజ లక్ష్మీ, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మంజూరి అయిన వెంటనే విద్యుత్తు డియి రాజపేట ఏఈ చంద్రశేఖర్ లు పనులు ప్రారంభించినందుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. కాల్వపల్లి గ్రామానికీ సపరేట్ ఫీడర్ లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని కి తెలియజేయడంతో



కాల్వపల్లి గ్రామానికి ఫీడర్ శాంక్షన్ చేశారన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**భువనగిరి రూరల్ మే 20**

(ప్రజాజ్యోతి)రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన, భువనగిరి మండలం రాయగిరి పరిధిలోని దీప్తి హోటల్ సమీపంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై ఎం,అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చందుపట్ల గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి కాంత్ వయస్సు(24 )సంవత్సరాలు, మరొక వ్యక్తి వనపర్తి ప్రమోద్ (23) రాయగిరి లోనియూనిటీ కళాశాలలో,చదువుతు న్నారు.ఇద్దరూ కలిసి బైక్ పై బుధవారం ఉదయం రాయగిరి,నుంచి భువనగిరికి వెళ్తుండగా మార్గమధ్యంలో దీప్తి హోటల్ సమీపంలో అజాగ్రత్తగా,అతివేగంగా జరుపుకున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మృతుని తండ్రి జమ్ముల పెంటయ్య ఇచ్చిన ఫిర్యాదు,మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.




# కోర్టు ఆదేశాలు, పై అధికారుల ఉత్తర్వులు అమలు చేయని పంచాయతీ కార్యదర్శి...

## కలెక్టర్ కు పోస్టులో విన్నపము..

,రాజాపేట. మే 20(ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం, చల్లూరు గ్రామములో సర్వే నెంబరు 322/4, 2019 సంవత్సరంలో శ్రీ కన్స్ట్రక్షన్స్ డెవలపర్స్ అండ్ అదర్స్ అనే పేరు మీద డిటిసిపి హైదరాబాద్ వారి నుండి 70.240 ఎకరములకు టి. ఎల్. పి. నంబర్ . 112/2019/హెచ్.లేఅవుట్ పర్మిషన్ పొందారు. ఈ లేఆవుట్లో కే. శ్రీనివాసరావు భూమి ఉన్నదని తేది 19-సెప్టెంబర్ -2025న తెలంగాణా హైకోర్టును శ్రీనివాస్ ఆశ్రయించారు. డబ్ల్యూ. పి 28769/2025 హైకోర్టువారు తేది 24- సెప్టెంబర్ -2025న డి .టీ .సి .పి . హైదరాబాద్ వారికి. 3 వారములలో విచారణ చేసి తగుచర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు డి .టీ .సి .పి . హైదరాబాద్ వారు ఇరు పార్టీలను పిలిచి విచారణచేసి ఈ టి ఎల్ పి నంబర్. 112/2019/హెచ్ . కాన్సల్ చేస్తూ తేది 24-జనవరి -2026 ఆర్డర్ పాస్ చేసారు.ఈ ఆర్డర్ ను అమలు చేయవలసినదిగా యాదాద్రి భువనగిరి జిల్లా డి .పి .ఓ .కి ఇచ్చారు . యాదాద్రి భువనగిరి జిల్లా డి .పి .ఓ . తేది 07- ఫిబ్రవరి -2026 చల్లూరు గ్రామ సెక్రెటరికి డి .టీ .సి .పి . హైదరాబాద్ వారి ఆర్డర్ ను అమలు చేయవలసినదిగా మెమో జారిచేసారు. ఇప్పటి వరకు ఉన్నత అదికారుల ఆర్డర్ ను అమలుచేయలేదు. చల్లూరు గ్రామ సెక్రటరి మీద తగు చర్యలు తీసుకొని డి .టీ .సి .పి . హైదరాబాద్ వారి ఆర్డర్ అమలు చేయవలసినదిగా శ్రీనివాస్ రావు కోరారు

# కుర్రారం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల సానుకూలంగా స్పందించాడన్న :బొడ్డు భాస్కర్.....



**రాజాపేట మే 20( ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సర్పంచ్ బొడ్డు భాస్కర్ కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన ఏర్పాట్ల కోసం నిధులు కోరినట్లు బొడ్డు భాస్కర్ చెప్పారు. ఈ విషయంపై బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. పాండవుల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరునికి మొక్కులు చెల్లించుకున్న మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్

**రాజాపేట మే 20 (ప్రజా జ్యోతి )**

నార్ముల్ డైరీ ఆర్థిక సంక్షోభం లో గడిచిన కొద్ది కాలంగా అనేక విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న సందర్భంలో శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి పాదాల వద్ద ఫిబ్రవరి7 తేదీ న రాజాపేటకు చెందిన మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ వేడుకోవడం జరిగింది. డైరీ పైన కమ్ముకున్న నీలి నీడలు తొలగి పోవాలని రైతులకు రావాల్సిన బకాయి బిల్లు లు రావాలని, డైరీని నమ్ముకున్న కార్మికులకు న్యాయం జరగాలని కోరుకోవడం జరిగింది. స్వామి వారు కరుణించి ప్రభుత్వం ఎన్డీడీబీ తోఒప్పదం కుదుర్చుకోవడం తో తిరిగి నార్ములు డైరీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని సందిల భాస్కర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తల్లి లాంటి డైరీ కి పాలు పోసి డైరీ మనుగడకు సహకరించాలని సందిల భాస్కర్ గౌడ్ కోరారు.



# వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన.మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి

రాజాపేట, మే 20 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ఊకంటి వెంకట్ రెడ్డి మృతిచెందగా బుధవారం కుటుంబ సభ్యులు అయిన మాజీ ఎంపీపీ ఉకంటి అరుణ బుచ్చిరెడ్డి లను డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఆలేరు కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లేశం గౌడ్, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నాగిర్తి జనార్దన్ రెడ్డి, అంజిరెడ్డి సోషల్ మీడియా మండల్ కన్వీనర్ గంధముల సురేష్, వెంకటపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పిల్లాయిపల్లి రైస్ మిల్లు, జూలూరు ధాన్యం



కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియపై అధికారులతో సమీక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలు, హమాలీల కొరతను త్వరలో పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోగా కొనుగోలు పూర్తిచేసి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరికృష్ణ, డీఎస్ఓ రోజా, వ్యవసాయ అధికారి శైలజ, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ అందేల లింగం యాదవ్, కాంగ్రెస్ మాండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిల్లుల్లో ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలి - ఆర్డీవో రమణారెడ్డి

## పలు రైస్ మిల్లులో తనిఖీలు

**మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):**

రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ఆదేశించారు. బుధవారంమిర్యాలగూడ, వేములపల్లి మండలాల పరిధిలో ఉన్న పలు రైస్ మిల్లుల్లో దిగుమతులు జరుగుతున్న తీరును నేరుగా పరిశీలించి





మాట్లాడారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకు పోకుండా మిల్లర్లు వేగంగా దిగుమతులు చేసుకోవాలన్నారు. అవసరం అయితే ప్రొక్యూర్ మెంట్ లేని ఇతర మిల్లుల కూలీల సహాయంతీసుకోవాలన్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు మిల్లర్లు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరిత గతిన ఐకేపీ ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# యాదగిరిగుట్టలో సీఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి





భువనగిరి మే20(ప్రజాజ్యోతి న్యూస్)

ఈ నెల 23వ తేదీన సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం టెంపుల్ సిటీ వద్ద వేద పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలైన పోలీస్, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ట్రాన్స్‌పోర్ట్, విద్యుత్, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, వైద్య, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్లపై సమీక్షించారు. టెంపుల్ సిటీ వద్ద వేదిక, హెలిప్యాడ్, రహదారి మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలు తదితర అంశాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ పోలీస్ బందోబస్తు, కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం బక్రీద్ పండుగ ఏర్పాట్లు, ధాన్యం కొనుగోలు, ప్రత్యేక సమగ్ర సవరణ, జనగణన-2027పై కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈనెల 28న జరగనున్న బక్రీద్ సందర్భంగా ఈద్గాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా ప్రక్రియ వేగవంతం చేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని తెలిపారు. అలాగే ప్రత్యేక సమగ్ర సవరణలో బిఎల్ఓల పనితీరును పర్యవేక్షిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, జనగణన-2027 మొదటి విడత ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, పోలీస్ అధికారులు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మందుల విక్రయాలపై డిస్కౌంట్లు రద్దు చేయాలి

## - జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్



భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి)

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు భూదాన్ పోచంపల్లి మండల డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీ ద్వారా భారీ డిస్కౌంట్లతో మందుల విక్రయాలు జరగడం వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. నకిలీ మందుల విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు అమృతం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏలే హరి శంకర్, గుండు నవీన్, డాక్టర్ బాల్ రాజు, డాక్టర్ సీత సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వారాల యాదిరెడ్డి, మండల నాయకులు చిలువేరు ఆంజనేయులు, శంకర్, సోమవరపు లక్ష్మీనారాయణ, బండి రవి, బైరు వీరచక్ర, సామ్రాట్, రుద్ర ప్రభాకర్, గంగుల గంగులు, తిరుమలేష్, పి. నవీన్, సంతోష్ కుమార్, ఉపేందర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త బంద్ మూతపడ్డ మెడికల్ దుకాణాలు

రామన్నపేట మే 20 (ప్రజా జ్యోతి)

నేటి దేశవ్యాప్త బందులో పాల్గొన్న రామన్నపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తమ మెడికల్ దుకాణాలను మూసివేసి అల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మద్దతుగా నిలిచారు. ఆన్లైన్ ఫార్మసీలను రద్దుచేయాలని, కార్పొరేట్ సంస్థలకు అధికమొత్తంలో భారీ డిస్కౌంట్ నిలియవేయాలని, నాణ్యమైన మందులనే విక్రాయించాలని ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్న దేశవ్యాప్త 14 లక్షల కెమిస్టుల సమస్యలపై పరిష్కారం డిమాండ్ చేస్తూ నేడు దేశంమొత్తం బందుకు పిలుపిచ్చిన విషయం విదితమే. రామన్నపేట మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు కేంద్రం చర్యలకు




నిరసనగా ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు రమేశ్ మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ సభ్యులు మాలిక్, నరసింహ, కరుణాకర్, రాజశేఖర్, రామేశ్వరం, రాంప్రసాద్, నగేష్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు..

నూతనకల్, ..మే 20 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సైదులు, దిండుగల బిక్షం లతో పాటు పలువురు నాయకులు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గాదరి కిషోర్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగిందని,అందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయని,అతి కొద్ది రోజులలోనే కాంగ్రెస్ పాలన పై ప్రజలకు నమ్మకం పోయిందని రానున్న రోజులలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న,తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు,యడవల్లి సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్,మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి,కొచ్చర్ల బాబు,మాజీ ఎంపీటీసీ ఏర్పుల నరేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రవ్వ శ్రవణ్ మృతి కుటుంబానికి తీరని లోటు

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట,మే 20 (ప్రజా జ్యోతి)

రవ్వ శ్రావణ్ కుమార్ మృతి వారి కుటుంబానికి తీరనిలోటనీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన రవ్వ శ్రవణ్ కుమార్ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం పిట్ట మహేందర్ రెడ్డ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 20(ప్రజాజ్యోతి):ఎలాంటి తప్పులు లేని,అత్యంత పారదర్శకమైన పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, కచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

రాజకీయ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని సూచించారు.ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులతో రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 15నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.జూన్ 15 నుండి 24 వరకు బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయి శిక్షణ, ప్రిపరేషన్, ప్రింటింగ్ ఉంటుందని అన్నారు. జూన్ 25 నుండి జూలై 24వ తేదీ వరకు బిఎల్ఓలచే ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ, జూలై 24 న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించటం, జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ ఉంటుందని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ, జూలై 31 నుండి సెప్టెంబర్, 28 వరకు అభ్యంతరాలు, అభ్యంతరాయల పరిష్కారం, అక్టోబర్ 1న ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ చేయడం జరుగుతుందని వివరించారు.కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చేపడతారని, స్థానికంగా చనిపోయిన వారి పేర్లను తొలగించడం, వలస వెళ్లిన వారిని గుర్తించడంతో పాటు అర్హులైన కొత్త ఓటరు ఎవరూ కూడా జాబితాలో చేర్చే బాధ్యత బీఎల్ఓలపై ఉందని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల నియమ నిబంధనలపై స్పష్టతనిచ్చారు. ప్రతి కొత్త పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండాలని,





ఓటరు తన ఓటు హక్కును వినియోగించు కోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించకుండా ఉండేలా వీలైనంత సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా కొత్త ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలు, మార్పులు, చేర్పుల కోసం ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒక దృఢమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు ప్రక్రియలో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వర రావు, ఎండీ అజిద్, వి.రవి,కె.కరుణాకర్, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణ.. పోలీస్ బాధ్యత: ఎస్సై నాగరాజు..

**నూతనకల్ ..మే 20 (ప్రజాజ్యోతి):**

పోలీస్ శాఖ ప్రజల రక్షణ కోసం కృషి చేస్తుందని ఎస్ఐ నాగరాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి సేవలు అందిస్తున్న శాఖ పోలీస్ శాఖ అని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు యడవల్లి గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.చట్టాల గురించి వివరించడం,చట్ట పరిధిలో పౌరులు నడుచుకునేలా చేయడం,ప్రజలకు అతి చేరువుగా ఉండడం,ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.గ్రామాలలో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని, ఎలాంటి తగాదాలు,గొడవలు పెట్టుకోవద్దని,భౌతిక దాడులకు పాల్పడకూడదని తెలిపారు. ఆర్థికపరమైన విభేదాలు తగాదాలు ఉంటే చట్ట పరిధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని, ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. గ్రామాలలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు,అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రతిష్టగా తీసుకొని పనిచేస్తుందని,గ్రామాలలోకి ఎవరైనా విత్తనాలు అమ్ముతామని వస్తే విడి విత్తనాలు కొనుగోలు చేయకూడదని, విడ విత్తనాలు నకిలీ విత్తనాలు అయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్,గ్రామ పెద్దలు,ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిడమనూరులో టీయుడబ్ల్యుజే (ఐజేయు)సభ్యత్వ నమోదు

నిడమానూరు,మే 20(ప్రజాజ్యోతి):నిడమనూరు మండలంలో టీయుడబ్ల్యు జే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ దినపత్రికల జర్నలిస్ట్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో



సభ్యత్వాలు స్వీకరించారు.

-ఐజేయూలో చేరిక...

టీయుడబ్ల్యూ జే (హెచ్ -143) కు చెందిన మాజీ మండల శాఖ అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి, మాజీ కోశాధికారి ఉమ్మడి వెంకట్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి రాజు లు బుధవారం ఐజేయు అనుబంధ సంఘం టీయూడబ్ల్యు జే సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు బత్తుల సూరయ్య, అట్టెం రవీందర్ , అరుణ్ కుమార్,చీదళ్ల నరహరి,రవిందర్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా గుర్రం సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 20 (ప్రజాజ్యోతి):**


బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి భవిష్యత్ లో రాజకీయంగా , వ్యాపారపరంగా మరింత అభివృద్ధిలోకి రావాలని అన్నారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నేడు ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.

ఇల్లందు మండలంలోని పలు గ్రామాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం 21వ తేదీన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నారని ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మండల రాం మహేష్ బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. ఉదయం 9.00గంటలకు సుదిమళ్ళ గ్రామంలో మెటల్ రోడ్డుకు శంకుస్థాపన.

# ఓటర్ సవరణ జాబితా ప్రక్రియ పూర్తిచేయడానికిసహక రించాలి... సబ్ కలెక్టర్ మ్రినాల్. శ్రేష్ట,

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం (119 ఎస్టి) నియోజకవర్గంలోని సర్ (ఎస్ఐఆర్)ఓటర్. జాబితామ్యాపింగ్ ప్రక్రియనిర్వహణకురాజకీయప్రజాప్రతినిధులు బిఎల్ఏలనుత్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణజాబితప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికలఅధికారిమ్రినాల్. శ్రేష్ట,అన్నారు. బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశం మందిరంలోభద్రాచలంనియోజకవర్గంలో న నూట డెబ్బై తొమ్మిదిపోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుమరియురెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ మరియు మ్యాపింగ్. ప్రక్రియపైప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సంబంధిత రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధులతో కలిసిసంబంధిత బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఈనెల పదిహేను నుండి ఇరవై రెండు వరకు ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ నెల ఇరవై నాలుగు న బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి పారాలను పంపిణీ చేయడానికివెళుతున్నందునసంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రజలకు బి ఎల్ వో,బి ఎల్ ఏ ల పేరు,మొబైల్ నెంబర్,పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలాసంబంధిత రెవెన్యూఅధికారులుచొరవచూపాలని,బి ఎల్ ఓ మరియు బిఎల్ఏ లు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, ఫారం-6,7,8ద్వారావచ్చినదరఖాస్తులను త్వరితగతినపరిశీలించిమరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియచేపట్టాలనిఆయన అన్నారు. బదిలీ ఓటర్లు,మరణించిన ఓటర్లవివరాలనుసక్రమంగాపరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ ఇరవై నాలుగు నుండి జూలై ఇరవై ఐదు వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్మరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల. వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్,ఎలక్షన్ డిటి. శ్రీమతి వినయశీల,మరియు వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ రెవెన్యూ కార్యాలయాల డిటిలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్‌పై కోదాడ పోలీసుల ఉక్కుపాదం


## వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైనా కఠిన చర్యలు: సీఐ శివశంకర్ హెచ్చరిక

**కోదాడ టౌన్, మే 20(ప్రజా జ్యోతి):**

మైనర్ల చేతుల్లో వాహనాలు పెడితే ప్రమాదాలు తప్పవని, అలాంటి వారిని ప్రోత్సహించే తల్లిదండ్రులు కూడా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్న 10 మంది బాలురను



గుర్తించి, వారి తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఇటీవల మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనం నడపడానికి సరైన వయస్సు, చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. మైనర్లకు బైక్‌లు, స్కూటీలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ప్రమాదం జరిగితే కుటుంబాలే తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని




తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించిన ఆయన.. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ వినియోగంతో రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం వరకు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన సీఐ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు బాల్తు శ్రీనివాస్, నరహరి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాస్ పోర్ట్ తెచ్చిన పంచాయితీ

## -ఇరువురు అధికారుల మధ్య గొడవ
## -కొబ్బరి బొండాల కత్తితో దాడికి యత్నం
## -108 కి సమాచారం అందించిన సిబ్బంది

**హుజూర్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి)**

పట్టణంలోని నీటిపారుదల శాఖలో పని చేస్తున్న ఇద్దరి అధికారుల మధ్య గొడవ జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన బుధవారం హుజూర్ నగర్ లో చోటుచేసుకుంది. హుజూర్నగర్ ఎస్ఐ నరేష్ ప్రకటనలో తెలిపిన వివరాలు ప్రకారం జీవన్ కుమార్ నీటిపారుదల శాఖలో ఏఈఈ గా పనిచేస్తున్నాడు. కాగా నూతన పాస్ పోర్ట్ అప్లై చేసుకోవడానికి పై అధికారుల పర్మిషన్ (ఎన్ఓసి) కోసం దరఖాస్తూ చేసుకున్నాడు. అదే కార్యాలయంలో ఏడిఓ గా పని చేస్తున్న వరుణ్ అదే సెక్షన్ చూస్తున్నాడు. కాగా (ఎన్ఓసి) చాలా రోజుల నుండి రాలేదు అసలు జిల్లా అధికారికి పంపవా లేదా అంటూ జీవన్ కుమార్ వరుణ్ ను ప్రశ్నించాడు. కాగా తన పాస్ పోర్ట్ అప్లై చేసుకోవడానికి లెటర్ ఇంకా రాలేదు అని చెప్పగా 20 రోజులు అయినా ఇంకా ఎందుకు రాలేదు అంటూ జీవన్ వరుణ్ పై దాడికి దిగి రెండు దెబ్బలు కొట్టాడు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో అక్కడ ఉన్న సిబ్బంది వారిని ఆపారు. వెంటనే అక్కడినుండి వెళ్లిన జీవన్ కుమార్ అప్పటికి తన ద్విచక్ర వాహనంలో తెచ్చుకున్న కొబ్బరిబొండాలు కొట్టె కత్తి తెచ్చి వరుణ్ పై దాడి చేయడానికి ప్రయత్నం చేయగా సిబ్బంది అడ్డుకొని 100 కాల్ కు ఫోన్ చేశారు. దింతో పోలీస్ సిబ్బంది వారిఇరువురిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. కాగా వరుణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.